# కాషాయం గుడ్డలూ కడుపులోపి

మండపాక రాజేశ్వర శాస్త్రి

ఒకనాటి సాయంత్రం వాహ్యాళికి బయలుదేరాను. సాయంత్రం పూట పూరవతలి బయట స్థలాలవేపు వాహ్యాళికి వెళ్లడం నాకేనాటినుంచో అలవాటే. సిమెంటు రహదారిపైని సుమారో మైలు నడిచి, అక్కడినుంచి పొలాలవేపు పోతున్న నాటు రస్తాలోకి మళ్లి, తాపీగా అడుగులు వేసుకుంటూ మరో మైలువరకు ముందుకుసాగాను. దారి కిరువైపులా వెంపలి, తంగేడు, గలిజేరు, గాలివాన చెట్లు మొదలగు గాబు మొక్కలు ఏపుగా పెరిగి, పువ్వులతోనూ కాయలతోనూ నిండి వింత శోభను వెదజల్లుతున్నవి. రోడ్డు కిరుప్రక్కలా దిగువగా ఉన్న బంటాలలోతుంగ, నెవర ధాన్యం, ఒత్తుగా మొలిచి, తూటికూర, చీపురు తిప్పలతో కప్పివేయబడి, వర్షరుతువులో ప్రకృతి విజృంభణను వేనోళ్ల చాటుతున్నవి. సమీపంలో చోడి, గంటె, జనపనార చేలు, కంది మొక్కలు, పంటకు వచ్చిన వేరుశనగ, పల్లపు జాయలలో వరిచేలు సాయంకాలపు పైరుగాలిలో వూగిసలాడుతూ, కంటికి పచ్చని చల్లదనం కలిగిస్తూ ఉండగా, ఆ ధ్వనిలో వాళ్లలో పారుతున్న నీటి ధ్వనులు కలిసి మెల్లని సంగీతం చెవులలో పడుతుండగా, శరీరమూ మనస్సూ అనిర్వచనీయమైన తృప్తి ఆనందంలో పడి నేను నిజంగానే తన్మయుడినైపోయాను. నెత్తిపైని ఆకాశంలో జట్లు జట్లుగా ఎగురుతూ, అరుపులతో రణ గుణ ధ్వని చేసుకుంటూ తమ తమ బసచెట్లవేపు పోతున్న కాకులూ, పిచ్చుకలూ, బట్టగోరింకా ఈ ప్రకృతి పాటకు పక్క వాద్యాలుగా నాకు తోచినవి. దారి కడ్డంగా ఒక గెడ్డ పారుతున్నది. నేనక్కడే ఆగిపోయి, వంతెనపైనున్న పిట్టగోడమీద చివరనుకూర్చొని దూరంగా పడమటి దిక్కున కాంతి తగ్గి ఎర్రబారిన సూర్యగోళం కొండ శిఖరంపైకి దిగుతున్న దృశ్యాన్ని, దిగువను సుళ్లు తిరుగుతూ, రాతి పణుకుల మధ్య రొదచేస్తూ హడావిడిగా పారుతున్న ప్రవాహాన్ని తిలకిస్తూ పరధ్యానంలో పడి ఉన్నాను.

"రాం రాం, బాబూజీ !"

ఉలిక్కిపడుతూనే అటువైపు చూశాను. ఓ విచిత్ర వ్యక్తి మందహాసం చేస్తూ సమీపంలో నిలబడి ఉన్నాడు. జడలుకట్టిన తెల్లపు వంపుల జుట్టు, పొడుగాటిగడ్డం, మెడనుండి పాదాలవరకూ వదులుగానే వేలాడుతున్న జేగురు రంగు ముతక అంగరఖా, ఒక చేతిలో పెద్ద ఇనప పటకారు, రెండవచేతిలో కొబ్బరి కమండలము, చంకలో నలుపుతేరిన పాత కాన్వాసు సంచీ — ఇతడు సాధువుకాక మరెవ్వరు ?

"రాం రాం, రాం రాం. జారా బైరీయేనా?" అన్నాను నేను.

"షికారుకు వచ్చినట్టుందే!" అన్నాడు సాధువు. నాపక్కనే పిట్టగోడమీద కూర్చుంటూ.

నాకాశ్చర్యం వేసింది. స్వచ్ఛమైన తెలుగు మాట్లాడుతున్న ఈ సాధువు తెలుగువాడే! చిరకాలపు అలవాటు చొప్పున నేను జేబులోంచి నశ్యం డబ్బి తీసి, ఘాటుగా ఓ పట్టు పీల్చి, చేతిగుడ్డతో తుడుచుకున్నాను. సాధువు మందహాసం చేస్తూ తన అంగరఖా జేబులోంచి బీడీ, అగ్గిపెట్టె తీసి బీడీ ముట్టించి, సిగరెట్టు మాదిరి రెండుమూడు దమ్ములు బలంగా లాగి, ముక్కులోంచి పొగ వదులుతూ, కొద్దిగా దగ్గి కళ్లు మూశాడు. కొద్ది క్షణాలతరవాత కళ్లు విప్పి నావేపు చూశాడు.

ఉద్యోగం చేస్తున్నారా?" సాధువడిగాడు.

"ఔను. మీరెక్కడినుండి వస్తున్నారు, సాధూజీ?"

దేశం నాలుగుమూలలా సంచారం చేశారనుకుంటాను."

"అలా గలాగు."

"అంటే? ఈవైపు గంగోత్రి మొదలు కన్యాకుమారి వరకూ, ఆ వైపు నాసిక్ నుండి పూరీ జగన్నాథ్ వరకూ తిరుగుతూ, ముఖ్యంగా కాలినడకనే వెళుతూ—"

సాధువు నవ్వాడు.

"ఎవడయ్యా దేశం నలుమూలలకూ నడిచి తిరిగినవాడు? తిరిగామని బడాయిమాటలు పలికిన వాళ్ల పలుకులు నమ్మకండి."

"నూటికొక్కడేనా ఉండడటయ్యా?"

"వెయ్యికొక్కడనండి" — అదీ అనుమానమే."

"మరి— వీళ్లందరూ సాధువులమని చెప్పుకుంటున్నారే! అపాటి—"

"బాబూజీ, సాధువు వేషంలో కనబడుతున్న వాళ్లందరూ సాధువులే అని మీరు నమ్ముతున్నారా?— కారు, నామాట నమ్మండి."

"నేనేమీ అనలేదు. సాధువులను గురించి నా కనుభవం తక్కువ. అతడు తిరిగి చెప్పుకుపోయాడు.

"నామాటలు మీకాశ్చర్యం కలిగించినట్టుంది. విషయాలు విచిత్రంగానే ఉంటాయి.

ఒకటి మాత్రం నిజం. సాధువులలోంచి సాధువులు పుట్టుకురారు."

అవును. సంసారుల పిల్లలను సమకూర్చుకొని—తమ చేలాలుగా చేసుకుంటారు వీళ్లు. తల్లిదండ్రులను రుడిపించో, పిల్లల నెత్తుకపోయో, వీళ్లు చేలాలను సంపాదిస్తారు. కొందరు సంసారులే తమ ప్రథమ సంతానం సాధులకిస్తామని మొక్కుకుంటారు.

"మీ సాధువులలో అనేకమైన తెగలున్నాయని విన్నాను. నిజమేనా సాధూజీ?"

"హాఁ తీవ్రంగా తపస్సుచేసి మహత్తు శక్తులాసంపాదించినసాధువు పేరుతోఒక 'పంథ్' ప్రారంభ మవుతుంది. గోరఖ్‌నాద్, అఘోల్‌నాధ్, తులసీదాసు, కబీరుదాసు, సూరదాసువంటి మహాత్ముల పేరుతో వందలాది పంథ్‌లూ మఠాలూ ఉద్భవించి, వేలాది సాధువులు దేశంలో నలుమూలలా వ్యాపించి ఉన్నారు. పంథ్‌కీ పంథ్‌కీ మధ్య ఎంతో వైవిధ్యం ఉంది. ఐనా అందరికీ సామాన్యమైన వృత్తి రహస్యాలు కొన్ని ఉన్నవి, సాంకేతిక పదాలున్నవి. వీటి సహాయంతోటే నిజమైన సాధువెవడో నకిలీ సరుకెవడో పోల్చుకుంటారు"

"చిత్రం! నాకంటికి సాధువులందరూ సాధువుల్లాగే కనబడుతారు"

"సాధువులలో ఎన్నో తారతమ్యాలున్నాయి. వాళ్లలో ఋషితుల్యులూ, అవతార పురుషులూ ఉన్నారు. సిద్ధులూ రాజయోగులూ ఉన్నారు. హఠయోగులూ మంత్రశాస్త్రవేత్తలున్నారు. ఇంకా చెప్పకేం—కాపాలికులవంటి నరమాంస భక్షకులూ శిశు హత్యాపరులూ ఉన్నారు. సాధువులలో వామాచారులూ ఉన్నారు. సమయాచారులూ ఉన్నారు."

"మీమాటలు వింటోంటే"

"ఇంకా వినండి. ఇప్పుడు నేను చెప్పినవాళ్లందరూ నిజమైన సాధువులే. వీళ్లు కాక, సర్వం పోగొట్టుకొని, విధివశంచేత అనండి — తీవ్రమైన వైరాగ్యం కలిగి సాధువులతో కలిసి తిరుగుతూ, క్రమంగా సాధువులైపోయినవాళ్లు కొందరున్నారు. మరికొందరు సాధువు వేషం

వేసుకొని ప్రజలమధ్య తిరుగుతూ, మందులూ తాయెత్తులూ అమ్మి, మంత్రాలు వేసి, విభూతి కుంకం ఇచ్చి వాళ్లకు నమ్మకంపుట్టించి, డబ్బూ దరపతీ సంపాదించి జీవిస్తున్నవాళ్లున్నారు. సాధువుల వేషం వేసుకొని తిరుగుతున్న హంతకులూ జైలు పరారులూ ఉన్నారు. పెళ్లాన్నీ పిల్లలనీ పోషించలేక పరారీఅయి సాధువులలో కలిసిపోయిన పిరికిపందలున్నారు. భార్య శీలాన్ని శంకించిన వాళ్లూ, భార్యపెట్టిన యమయాతన పడలేక పారిపోయి సాధువులైపోయినవాళ్లూ ఉన్నారు. కేడీలూ, దొంగలముఠా నాయకులూ ఈ సాధువు వేషంతోనే తిరుగుతున్నారు. నేరాలూ దొంగ సొత్తూ ఆచోకీ తియ్యడానికి ఈ సాధువు వేషం లోనే తిరుగుతున్న అపరాధ పరిశోధకులున్నారని మరిచిపోకండి."

"శబాష్! ఇది మరో ప్రపంచంలాగుంది సాధువుల ప్రపంచం. సరేగాని — సాధూజీ—" కాస్త సంకోచిస్తూ నేను దగ్గాను. "మరి మీరు ఇన్నిరకాల సాధువులున్నారని మీరే అంటున్నారు గదా—" నేనాగిపోయాను.

నా మనస్సులోని భావం గ్రహించినట్టుంది, సాధువు మందహాసం చేస్తూ అన్నాడు:

"వీడెలాంటి సాధువై ఉంటాడా అని మీరను మానపడుతున్నారు — అసలుసాధువా, నకిలీ సాధువా, కేడీయా అని— అంతేనా, బాబూజీ? నేనొకథచెపుతాను వింటారా?

"ఓ! తప్పకుండా" నాకు కథలంటే ఇష్టమే.

* * *

మన తెలుగునాడులోనే, దక్షిణంవేపు, ఒకానొక గ్రామంలో ఒక ఆనరికులస్థుడుండేవాడు. అతడిని సదాశివబ్రాహ్మం అని పిలుద్దాం. తనూ, భార్యా, కొడుకు, కూతురు — ఈ నలుగురి తోనూ ఆ కుటుంబం కొంతకాలం సరళిగానే సంసారం సాగించింది. క్రమంగా పిల్లలు పెరిగి పెద్దవాళ్లయారు, కుర్రాడికెనిమిదేళ్లు, ఆడపిల్ల కారేళ్లు. కాలగతి దుర్గ్రాహ్యంగదా! ఈ కుటుంబంలో పరిస్థితులు వక్రించడం మొదలు పెట్టి దుర్దినాలు దాపురించాయి. కంచుకరిగి, కంచాలూ, తబుకులూ, మరచెంబులూ వంటి సామాను తయారుచేసి అమ్మి సొమ్ము చెయ్యడమే సదాశివం వృత్తి. అనుకోకుండా అతడికి వ్యాపారంలో విపరీతంగా నష్టంవచ్చి, ధైర్యం నశించింది. మనస్థయిర్యం దిగజారిపోయింది. వాళ్లూ వీళ్లూ తలో సలహా ఇవ్వడం మొదలుపెట్టారు. కాని అతడెంత ప్రయత్నించినా పరిస్థితి బాగుపడలేదు, క్రమంగా అతడు దుష్టసావాసాల్లోపడి, తాగుడూ, వ్యభిచారమూ, జూదమూవంటి దుర్వ్యసనాలకు లోనుకావడానికెంతోకాలం పట్టలేదు. ఆ దురాత్ముడు తాగుడు మైకంలో ఇంటికొచ్చి భార్యను పిల్లలనూ నానా హింసలూ పెట్టేవాడు. పాపమా ఇల్లాలు ఈ బాధలన్నీ కొంతకాలం పాటు శాంత సహనాలతో వోర్చింది. కాని, తన దురవస్థ నాట అటుంచి, నోరులేని పిల్లలు పడుతున్న బాధ చూసి సహించలేకపోయేది. తుదకామె భర్తకెదురు తిరిగి దెబ్బకుదెబ్బతియ్యడం— మొదలుపెట్టింది.

నేనూ కుతూహలంతో వింటున్నాను. జీవితంలో ఒడుదుడుకులు రావడం సామాన్యమే. కాని అపజయమూ, దానితో లేమీ వచ్చినప్పుడు తట్టుకోలేక వ్యక్తులు తాగుడువంటి దుర్వ్యసనాలకు లోనై, అమాయకులైన — ఆలుబిడ్డలను అకారణంగా దురవస్థపాలు చెయ్యడమూ, హింసించడమూవాస్తవికప్రపంచంలో తరుచుగా చూడం. సాధువు చెప్పుకుపోయాడు :

"తాగినవాడికి నోటిదురుసుతనమేగాని, నరాలలో, కండరాలలో పటుత్వం తగ్గిపోతుంది. ఆలుమగలలో మనస్పర్థలు ప్రారంభమై తర్జన భర్జనలతో వాఃకలహాలు హెచ్చి, క్రమంగా దెబ్బలాటలూ, కొట్లాటలవరకూ పరిణమించినవి. ఈ కొట్లాటలలో సదాశివంకే హెచ్చుగా దెబ్బలు తగిలేవి. భార్యదే పైచెయ్యికావడం చూసి అతడికి ఉక్రోషం హెచ్చింది. ఆమెనెలాగైనా పరాభవించితీరాలని కుత్సితబుద్ధి పుట్టి, ఆ నీచుడదేపనిగా భార్యకు రంకుతనంకట్టి నలుగురిలోనూ చాటడం మొదలుపెట్టాడు. ఆ ఇల్లాలేం తక్కువ తిందా? దీనికి ప్రతిక్రియగా తనూ ప్రచారం చేసింది భర్త తన్ను పెడుతున్న బాధలూ, — అతడి వ్యభిచారమూ, తాగుడూ, జూదమూ. తల్లీ తండ్రీ ఈ విధంగా రాత్రింబగళ్లూ కాట్లాడు కుంటూవుంటే పిల్లలేమవుతారో వూహించండి.

" సదాశివంకు భార్యమీద కోపమంతకంతకూ అధికమైంది. ఒకనాటి రాత్రి అతడు తప్పతాగి నిషా ఉద్రేకంలో పిచ్చెత్తినట్లయి, తనేం చేస్తున్నదీ తెలియక, పదునుచేసిన కత్తి చేబట్టి ఇంట్లో దూకుడుగా దూరి, వీధి తలుపులు బిగించి, భార్య పడుకున్న గదిలోకి గభాలునప్రవేశించాడు. రోజుకు రోజూ భర్త దుశ్చర్యలు శృతిమించి పోతున్నట్టు గ్రహించి ఆమెఅతడినోకంట కనిపెడుతూనేవుంది. భర్త రావడం చూసి ఆమె తక్షణం తెములుకొని, చేత రోకలిపట్టి గదిలో సిద్ధంగా — నిలుచుంది. భార్యనూ, రోకలినీ చూసి అంతమైకంలోనూ అతడి కాశ్చర్యంవేసింది. అతడి మనసులో నున్న దొకటే ఆలోచన— భార్య నిద్రిస్తూ ప్రసుప్తితప్పిఉన్న సమయంలో అప్పీక సునాయాసంగా నరికి వెయ్యవచ్చునని, భార్య రవుద్రాకారంచూసి అతడు క్షణకాలపా



పెట్టాడు. కాని తాగుడు మైకంలో అతడిమతి పూర్తిగా పోయింది. భార్యమీదికి ఒక్కఉరుకు వురికి కత్తి యెత్తాడు. ఆమె సిద్ధంగానే ఉంది. రెండుచేతులతోనూ రోకలియెత్తి కత్తిని ప్రక్కకు తుళ్ళగొట్టింది. ఇన్నాళ్ళన్నేపార్లు ఆమె నేర్పుగ కత్తిని తుళ్ళగొట్ట గలిగిందికాని, రానురాను ఆమె చేతులు పీకసాగాయి. మెరుపులాగు ఆమెకో ఉపాయం తట్టింది. వెనుకడుగువేస్తూ పెరటి తలుపువేసినడిచింది. ఒకచేత్తో రోకలిపట్టి రెండో చేత్తో ఉపాయంగా పెరటితలుపు చిడతవేసి వెనకడుగు వేస్తూనే పెరటిలోకి పారిపోయింది. ఇంతసేపూకత్తి ఝుళిపిస్తూ వెంట తరుముతున్న ఆ ధూర్తుడామెను పెరడు నాలుగుమూలలూ వెంటబడించాడు. చివరి కామె మూతిగట్టు చేరుకుంది. మరి వెనుకకు వెళ్ళలేకపోయింది. అక్కడే నిలబడిపోయింది. రోకలి ఎత్తిపట్టలేక చేతులు వణికినవి. ఏమి చెయ్యడమో తోచక ఆ నిర్భాగ్యురాలు భర్తను తిట్టడం మొదలు పెట్టింది. అదును కోసం చూస్తూఉన్న ఆ రాక్షసుడు తనభార్య పైకి లంఘించాడు.

"దొరికావే! నీపనిసరి, కాచుకో?" అంటూ గర్జించాడు. ఆమె భయభ్రాంతురాలై పెద్దగా కేక పెట్టింది. ఒక్కవేటుతో భార్యపీక నరికేయడానికి సిద్ధంగావున్న సదాశివం ఆమె పెట్టిన చావుకేకవిని క్షణకాలం ఆగిపోయాడు."

* * *

మాకు తెలియకుండానే చెట్లలోనూ పల్లపు ప్రాంతాలలోన చీకట్లు చేరాయి. తడినేలపై శేచిన్న పిటిలవిరులు చేరుకుని పైరుగాలిలో వలువశోలలా వ్యాపిస్తున్నాయి. నేను ఛటాలున లేవడంచూసి సాధువూ లేచాడు. నే నన్నాను: "చీకటైపోతూంది, చాలాదూరం నడవాలి. మీ కథ అంతం కాలేదు. కాని, విన్నకాడికి ఓ నాటకం చూస్తున్నట్లే అనిపించింది."

"మీరు బస్తీకే పోతున్నారుకదూ? పదండి. నాకూ అవేపే పనుంది. నేనూ అటే వస్తున్నాను. మాట్లాడుకుంటూ నడుద్దాం."

యథాప్రకారముగా నేనూ పొడుము పీల్చడమూ అయినతరువాత సాధువు బీడీకాల్చడమూ, ఇద్దరమూ నడవడము ప్రారంభించాము. సాధువు మిగిలినకథ చెప్పసాగాడు.

"అలుమగలు కొట్లాడుకుంటున్నప్పుడు లేచి శబ్దములు కేకలు ఇరుగుపొరుగువాళ్ళు వింటూనే వున్నారు. సదాశివంభార్య పెట్టిన గావుకేక వింటూనే వాళ్ళందరూ ఓ పదిమందిదాకా గోడలు గెంతి పెరటిలో ప్రవేశించి, ఆ యిద్దరిపై విరుచుకు పడ్డారు. ఆ గందరగోళంలో మైకం కాస్త కాస్త వదలిపోయి సదాశివం వాళ్ళందరినీ చూసి నిర్ఘాంతపడి, ఒక్కడినుండి తప్పించుకుని పారిపోచూచాడు. కానీఅందరూఒక్కుమ్మడిగా అతనిపై బడిపెడరెక్కలువిరిచికట్టివేశారు. భార్యఇంట్లోకి పోయింది. అతడ్ని పశ్చాత్తాపపడితే యేమౌనో కానీ, ఆ మూర్ఖుడలాగు చెయ్యక, వాళ్ళను తిట్టడం ప్రారంభించి, నోటికందిన వ్యక్తులను కరవడానికి ప్రయత్నించాడు. దీనితో వాళ్ళకు కోపం వచ్చి అతడిని పోలీసు స్టేషనుకు ఈడ్చుకుపోయి తాగుడుమైకంలో భార్యను నరకడానికి ప్రయత్నించినట్లు అతనిపై అభియోగం తెచ్చారు."

"ఎంత ఘోరం జరిగింది! పాపం, అతడిభార్య ముఖ్యంగా పిల్లలిద్దరూ యేమైపోయారో!"

"ఆ కుటుంబాన్ని దగ్గరబంధువులు కొందరు చేరదీశారు."

"సదాశివం సంగతో?"

"అతడిమీద కేసు బనాయించి రిమాండులో ఉంచారు."

'ఏమైందీ కేసు?"

"ఏమీ కాలేదు. కేసు నడుస్తూవుండగానే సదాశివం పశ్చాత్తాపంతో, సిగ్గుతో, చింతతో గుండెపగిలి జైల్లోనే మరణించాడు."

"మంచిపనే అయింది. అతనికి తగినశిక్ష భగవంతుడు వేశాడు. నా విచారం,అతడిభార్య, పిల్లలు గతి యేమైందా అని.

'అతడిభార్య జబ్బుపడి, బంధువుల యిళ్లలోనే వాళ్ళదయాభిక్షంగా ఎలాగో బతుకు ఈడ్చుకుంటూవచ్చింది. ఆడపిల్ల [illegible]మాత్రం బ్రతికి చచ్చిపోయింది."

కుర్రాడిపనిమాత్రం బాగుందిలెండి. వాడు క్రమం అన్ని కష్టాలనుండి గట్టెక్కి కులవృత్తి నేర్చుకుని తల్లినిచేరదీసి, ఆమెను పోషిస్తూ కొన్నాళ్ళపాటు బాగానే దినాలు వెళ్ళబుచ్చాడు. కాని —"

"అదేమిటి 'కానీ' అంటూ?—"

"ఏం చెప్పమంటారు బాబూజీ! ఆ యువకుడికి హఠాత్తుగా వైరాగ్యం పుట్టింది. ఒకనాటిరాత్రి తల్లితో చెప్పకుండా వాడింటినుంచి పారిపోయి వాడవాడలూ తిరుగుతూ, చివరికి సాధువులతో కలిసిపోయాడు."

సాధువు రస్తా మధ్యలో నిలబడిపోయి నావేపు తిరిగి, చేత్తో గుండె చరుచుకుంటూ అన్నాడు

"ఆ కుర్రవాడే ఈ సాధువు"

నేను నిర్ఘాంతపడుతూ నిలబడిపోయి అతని వేపు చూశాను. అతడుచిరునవ్వు నవ్వుతూ,తిరిగి నడవడం ప్రారంభించాడు. ఇద్దరమూ కొంత దూరం మౌనంగా నడిచాము. సాధువు తిరిగి మాట్లాడటం ప్రారంభించాడు:

:'కథ విన్నారు యేమంటారు బాబూజీ?"

నేను యిష్టంగా తలవూపి వూరుకున్నాను. "వూరుకున్నారేం బాబూజీ?"

నే నన్నాను: "కన్నతల్లిని దుర్గతిపాలుచేసి మీరు సన్యసించడంలో అర్ధంలేదు. నన్నడిగితే, మీరు పెళ్ళిచేసుకుని కులవృత్తి చేసుకుంటూ జీవిస్తే, మీకూ, మీ తల్లికీ యెంతో బాగుండును"

"అవుననుకోండీ! కానీ — తండ్రి కూనీకోరనిపించుకున్నాడు.జైల్లో హీనంగాచచ్చాడు. లేవి అనుభవిస్తూ చెల్లెలు చనిపోయింది. లోకమంటే దుఃఖపూరితమే అనిపించితప్పించుకునిపారిపోవాలని ఓ ఆవేశం పుట్టింది; ఈ పని చేశాను. ఇప్పు డే మనుకుంటే ఏం లాభం?"

ఇద్దరమూ వూళ్లోకి వచ్చాము. అక్కడి కింకా అరమైలు దూరంలో మాయిల్లుండి. రస్తామీద ఇరువైపులా జనం కోలాహలంగా నడుస్తున్నారు. నేను జేబులో చెయ్యిపెడ్తూ సాధువును నిలబడమని సంజ్ఞ చేశాను. అతడు మందహాసం చేస్తూ చటుక్కున నాచెయ్యి పట్టుకున్నాడు.

"నాకేమీవద్దు బాబూజీ — నాదగ్గిరా డబ్బుంది — ఇదుగో — యీమాటలంటూనే తన చంకలో వ్రేలాడుతున్న సంచిలో చెయ్యి పెట్టి వెదురు గొట్టమొకటి పైకితీసి సంచీ తిరిగి సర్దుకున్నాడు. తరువాత గొట్టానికి బిగించిన బిరడా తీసి నోట్లకట్లపైకిలాగాడు.

"ఇవుగో — 500 రూపాయలు!"

వంద రూపాయలు నోట్లు మొదలు 10, 5, 2, 1 రూపాయల నోట్లు చుట్టగాచుట్టి దారంతో కట్టబడి వున్నవి.

ఆశ్చర్యపరవశంచేత నేను మాటాడలేక పోయాను. చివరికన్నాను ::'భేష్, భేష్ సాధువు గారూ! అవన్నీ దాచండి మళ్లీ"

సాధువు ముఖంలో మార్పు వచ్చింది. అత డేమీ మాటాడకుండా నోట్లు దారంతో కట్టి ఆ కట్టను మళ్లీ గొట్టంలో జాగ్రత్తగాపెట్టి బిరడా బిగించి, గొట్టం సంచీ అడుగున దాచి సంచీ తిరిగి చంకలో అమర్చుకున్నాడు. ఆతృత వ్యక్తపరుస్తున్న గొంతుకతో సాధువన్నాడు.

"బాబూజీ వినండి — ఇందాకా నేనుచెప్పిన కథకో హంసపాదు పెట్టాలి — సదాశివం చచ్చిపోలేదు."

"ఆఁ! మరి ఆడపిల్లో?"

"ఆడపిల్ల చచ్చిపోలేదు"

నాకు దిగ్భ్రమ కలిగినట్లయింది. ఇతడి మాటలు నమ్మడమా నమ్మక పోవడమా ?

"అయితే —" అంటూ ప్రారంభించాను..... నవ్వారుకొమ్మని సంజ్ఞ చేస్తూ సాధువుమరో బీడీ తీసి ముట్టించి రెండు దమ్ములుపీల్చాడు.

పొగాకు దుర్గుణాల పుట్ట అనీ, అనర్థాల గని అనీ డాక్టర్లూ ఇతరులూ వ్యాసాలు వ్రాయవచ్చు. వూపిరి సలపకుండా ఉపన్యాసాలివ్వవచ్చు. కట్టు కట్టినట్టినట్లు పొగాకులోని మంచిని ఒక్కడూ ఎత్తిచూపడు. అయితేనేం ఏడ్చినవాళ్లను ఏడవనీ, నవ్వినవాళ్ళ నవ్వుతూనే వుంటారు' అన్నట్లు లక్షలాది మణుగుల పొగాకు పండుతూనే వుంది. కోట్లకొద్దీ రూపాయల అమ్మకం జరుగుతూనే వుంది. ఏదో రూపంలో పొగాకు వాడడంలో ఓ అనిర్వచనీయమైన తృప్తి, ఉత్సాహమూ, ఆనందమూ, ఉన్నాయని అనుభవజ్ఞులైన ధూమ

వ్రతాభిమానులంటారు. శృతిమించకుండా ఉన్నంతవరకూ అన్నీ మంచివే. అతిసర్వత్ర వర్జయేత్. సాధువు బీడీ ముట్టించడం చూసి నేనప్రయత్నంగా జేబులోంచి నశ్యం డబ్బీ తీసి మూతమీద మువ్మార్లు వ్రేలితోతట్టి మూత తెరచి, ఓ పట్టు తీసి ఘాటుగాపీల్చి, తృప్తిగా సకిలించి అతడివేపు చూశాను.

సాధువు చెప్పుకుపోయాడు.

:'సదాశివంమీద మోపివకేసు — నేనే, ఆ సదాశివబ్రహ్మం అని మీకు వేరే చెప్పనక్కర్లేదనుకుంటాను— నామీద కేసు ఐదారు, నెల్లదాకా కోర్టులో వాయిదాలు పడుతూ వచ్చింది. ఐతే నాకా వూళ్లో స్నేహితుల్లా, హితులూ లేకపోలేదులెండి. వీళ్ల సహాయంతోనే నేను జైలునుండి పరారీ అయ్యాను. ఇదేలాగు సాధ్యమైందని అడగండి, అదో పెద్ద కథ.''

నేను శ్రద్ధగా వింటున్నాను.

''నేను తిన్న కొండలూ అడవులూపట్టి దొరికిన దుంపా ధూళీ తింటూ, సెలయేళ్లలో స్నానపానాదులు చేస్తూ, చెట్లకింద కొండ పణుకులమధ్య గుహలలోనూ విశ్రమిస్తూ ఎలాగో బతుక్కొచ్చాను. క్రమంగా నాకు గిరిజనులతో పరిచయమై, అది స్నేహంగా పరిణమించింది. వాళ్లమధ్య నివసిస్తూ, వాళ్లతో తిరుగుతూ, వాళ్ల వేషభాషల అలవరచ— కొన్నాను. కానీ, కొండనీళ్లూ, కొండ గాలీ, కొండవాళ్ల ఆహారమూ నాకంటికి పడలేదు. తీవ్రమైన చలిజ్వరంతో చాలాకాలం బాధ పడ్డాను.''

నేను నవ్వుతూ మాట కలిపాను. ''ఇదీ ఒకందుకు మంచిదే. మీకు తాగుడలవాటని మీపూర్వ చరిత్ర చెపుతూ అన్నారు. దాని మాటేమిటి?''

అదే చిత్రం. నన్ను పోలీసు స్టేషనుకు అప్పగించిన నాటినుండి నా తాగుడూ కట్టింది ఆ వాంఛ నశించింది. క్రమంగా దైవ కృప వల్ల నేను తాపీగా కోలుకున్నాను. గిరిజనులను మంచి చేసుకొని వాళ్లనుండి చాలా విషయాలు గ్రహించాను. శాబరమంత్రాలూ, వాటిప్రయోగాలూ నేర్చాను. మూలికా వైద్యం, చేతికట్లు వైద్యం, మట్టివైద్యం నేర్చాను. ఇలావైద్య రకాలలో మంచి అనుభవం సంపాదించాను. భస్మాలు చెయ్యడం మాత్రం మా సాధువుల దగ్గర నేర్చుకున్నాను.

''ఒకనాడు నేను నా గుడిసెలో కూర్చొని పరధ్యానంగా చూస్తున్నాను. గూడెంలో పిల్లలందరూ ఏవో వేడుకలు చేసుకుంటున్నట్లుంది. కొందరు బాల బాలికలు ఆడుతూ పాడుతూ నాకెదురుగా తిరగడం మొదలు పెట్టారు. అకస్మాత్తుగా నాయిద్దరి పిల్లలూ జ్ఞాపకం వచ్చారు. కడుపులో దేవినట్లయి, కళ్లలోకి నీళ్లు వచ్చాయి. వాళ్లను విడిచిపెట్టి నేటికి పదిహేనేండ్లయింది. వాళ్లు ఏమై



నృత్యనాటిక : ఫొటో : ఎస్. రామకృష్ణ

న్నట్లు? ఇప్పుడెక్కడున్నట్లు? ఏమి చేస్తున్నట్లు? ఎక్కడో బ్రతికే ఉంటారని క్షేమంగా ఉన్నారనీ, నా అంతరాత్మలో ఓ నిశ్చయం కలిగింది. నామీద నాకే అసహ్యం వేసింది. నిర్భాగ్యుడిని, నీచుడిని! దుష్టుడిని, రాక్షసుడిని! పెళ్లాన్ని చావగొట్టి, పిల్లల్ని గాలికివదిలిపెట్టి శిక్ష తప్పించుకొందికి అడవిలో సిగ్గులేక తిరుగుతున్నాను. ఇప్పుడేమనుకుంటే ఏమీ లాభం? జైలు పరారిని అక్కడికెలాగు వెళ్లగలను? ఎవరికంట పడగలను? ఎంతప్రయత్నించినా మనస్సు కుదుటబడలేదు. ఏమైనా కాని, నా పూర్వపు గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని చూచితీరాలి. ఆలోచించగా, ఆలోచించగా చివరికి నాకో ఉపాయం తట్టింది. నేను దాచుకున్న మందులూ, మూలికలూ, మూటు కట్టి ఒకనాటి చీకటిరాత్రి రహస్యంగా అక్కడాటి జనపదాలవేపు దారితీశాను. అక్కడక్కడా ఆగి, ప్రజలకు మందులిచ్చి కొంత డబ్బు సంపాదించి, ఒక తమాషా చేశాను. తాను గుడ్డకొని అంగరఖా కుట్టించి జేగురురంగు పులిమి, అది తొడుగుకున్నాను. ఎన్నేళ్లనుంచో జుట్టూ గడ్డమూ పొడుగ్గా ఎదిగే ఉన్నాయి. కొంచం మప్రిపాల సహాయంతో జడలు తయారు చేసుకుందికి కష్టమనిపించలేదు.''

''సాధువు వేషం వేశారన్నమాట''

''వేషం వెయ్యడమేమిటి, సాధువునే అయి పోయాను''

''మీ కాషాయగుడ్డలు కడుపుతీపి తగ్గించ లేకపోయాయి''

''ఏం చెయ్యమంటారు, నేనూ మనిషినే 'తలలు బోడులైన తలపులు బోడులా?' అని వేమన్న అన్నట్టు, ఏవేషం వేసినా స్వభావం మారుతుందా ? ప్రజలలో స్వేచ్ఛగా, నిరపాయంగా తిరగడానికి సాధువు వేషం చక్కగా సరిపోతుంది. వేషానికి తగ్గట్టు కాస్త మిశ్రమ హిందూస్థానీ నేర్చుకున్నాను. హిందీ భజన పాటలూ సంకీర్తనలూ పాడడం అలవాటూ

...సుకున్నాను. 'జై మహాదేవ్!' అంటూ తోకొటు ...ం ప్రారంభించాడు''.

''కష్టసుఖాలకి అలవాటేమి. నాలా ప్రతికొలు తిరిగారనుకుంటున్నాను''

''నాలా ప్రాంతాలు తిరిగాను ఎన్నికష్టాలు వచ్చా బాధ అనుభవించలేదు. చివరికి నా ప్రశ్న ఫలించింది. నా బిడ్డలు నా కళ్ళబడ్డారు.''

''ఆఁ! ఎక్కడ? ఎంతకష్టపడ్డారు...''

''ఈవూళ్లోనే!''

''ఇది మరీ విచిత్రంగా వుంది. ఎక్కడ ఈ వూరు, ఎక్కడి మీపిల్లలు! మీరు ఒకరి నొకరెలాగు పోల్చుకోగలిగారు, ఎవారు మనమ్మగిలిగారు ? అన్నట్టు, మీ భార్యసంగతి చెప్పారు కారు''

''బాబూజీ, అంతా ఓ పెద్దకథ, ఇప్పుడు తెమలదు. ముఖ్యసంగతులు మాత్రమేను ముక్కల్లో చెప్తాను వినండి. రెండేళ్ళక్రితమంది, ఈ వూళ్లోనే, ఒక వీధిలో నాకొడుకును చూసి, పోల్చి, ఎలకరించాను. నేనెవరిన్నో చెప్పుకున్నాను. ఎర్రైన దాఖలాలతో చెప్పిన మాటలు వాడు నమ్మాడు — మొదట నేనంటే అయిష్టం కనపర్చాడుకాని, చివరికి మెత్తబడిపోయాడు. వాడివల్ల నాభార్య, కూతురు భోగట్టా తెలుసుకున్నాను. ఈవూళ్లోనే ఉన్న తన చెల్లెలిదగ్గిరికి తీసుకువెళ్లి నాకు చూపించాడు. కాని, నాకూతురికి నామీద కోపం పట్టలేదు. వాళ్ల తల్లి మా పూర్వపు గ్రామంలోనే ఉందట. ఆమె చాలా జబ్బుపడి, నీరస స్థితిలో ఉందట.''

''తన పిల్లలదగ్గిరుండేటేనే ఆమెకెంతో బాగుండును.''

కొద్దిరోజులలో ఆమెను ఈవూరు తీసుకు వచ్చి వైద్యచికిత్స చేయిస్తానని నా కొడుకు చెప్పాడు''.

* * *

ఎవాళ్టామాటునే ఇద్దరిళ్ళూ ఎవారింటి ముందుకు వచ్చేశాము.'' ఇదే మహారాజుల్ల'' అన్నాను నేను.

''ఎంత విచిత్రంగా వుందీ, దైవ నిర్ణయం! మీ పిల్లలు ఈ వూరు రావడమే ఆశ్చర్యంగా వుంది!''

''అంతా రెండుముక్కల్లో చెప్తాను. నా పిల్లలనూ భార్యనూ నిర్మోహమాటంగా బంధువులు తమ యిళ్లనుంచి గెంటేశారు. భార్య రోగంతో మంచం పట్టి ఉంది. పిల్లలను చూసేవాళ్లె లేకపోయారు. విధివశంగా నా పిల్లలు వీధుల్లో ముష్టెత్తుకుంటూ తల్లి పొట్టనింపుతూ గెంజిపోస్తూ వచ్చారట.

ఒక్కమారుగా సాధువుగొంతుక గద్గదమైపోయింది. అతడి కళ్లనుండి నీటిచుక్కలు, రాలాయి. ఆతను ఏడిగా కళ్లుత్తుకుంటూ కొన్ని క్షణాలాగిపోయి, క్రమంగా తిరిగి చెప్పసాగాడు.

''పిల్లలిద్దరూ ముష్టివాళ్ల గుంపులో కలిసి తిరుగుతూ, క్రైతికొక్క దూరప్రాంతాలకు వెళ్లారు. తమతల్లిని ఒంటరిగా విడిచిపెట్టరూ ఆమెను తమతోబాటు ఆపిలు చేస్తున్నట్టు ఆపలేకపోయారట తల్లిని తెచ్చుకున్నారు ?''

''పాపం!''

''నా భార్యకు బాగా పాటవం ఎప్పుడు. తల్లి లాగే పిల్లలకూ క్రొత్తంగా పాడటం ఎహజంగానే అబ్బింది. ఇద్దరూ పాడుతూ ముష్టెత్తుకుంటూ అనేక గ్రామాలు తిరిగి, తిరిగి, కొంతకాలానికి ఈవూరు వచ్చారట.

ముష్టివాళ్లతో కలిసి క్రైరాతి సత్రంలో ఉంటూ, పగలంతా వీధుల్లో ముష్టెత్తుకుంటున్న పిల్లను మా దూరబంధువు ఒకడు చూసి పోల్చి చేరదీశాడు. వాళ్లు బాగా కోలుకొన్న తరవాత అతడు తను చేస్తున్నపనిలో ఇత్తడితో పాత్రసామాను చెయ్యడం పనిలో కుర్రవాడిని ప్రవేశపెట్టాడు. క్రమంగా తనకుమార్తెను వాడికిచ్చి పెళ్లిచేసి ఇల్లరికం ఉంచుకున్నాడు. ఆ తరువాత నాకూతురికి కూడా మంచి సంబంధంచూసి పెళ్లిచేశాడు. ఇప్పుడు నాపిల్లలిద్దరికీ పిల్లలుకూడా''

''వాళ్లకు జీవితంలో స్థిరత్వ మేర్పడిపోయిందన్నమాట. అంతా బాగుందిగాని, మీ భార్య మాట''

''నాకు తెలిసినంతవరకూ చెప్తాను వినండి. ఆమె అనారోగ్యంతో బంధువుల కొంపలలోపడి ఉండని చెప్పానుగదా. మా అబ్బాయి ఆమె పేర పడీ, యిరవై రూపాయలప్పుడప్పుడూ పంపుతూ వచ్చాడు. ఆమె క్రమక్రమంగా కొంతవరకూ కోలుకుంది. ఇక్కడికి రమ్మని కొడుకూ కూతురూ ఎంత బ్రతిమాలుకుంటూ ఉత్తరాలు వ్రాసినా ఆమె ఒప్పుకోలేదు. కాని, దరిమిలా మతి మార్చుకున్నట్టు కనబడింది లెండి. ఇక్కడికి రావడానికి చివరికి ఒప్పుకొంది.''

''అంతా బాగుంది గాని, సాదూజీ -- నేనో మాట నిర్మోహమాటంగా చెప్పదల్చాను. మీరు చేసిన పెద్దతప్పు జైలునుండి పరారీ అవడం. అంతకుముందు మీ ప్రవర్తన గురించి నేనేమీ చెప్పదల్చుకోలేదు. మీ మీద కేసు రుజువైతే, మీకు మూడు నాలుగేళ్లు జైలుశిక్షమాత్రం పడి ఉండును. తరువాత మీరు బయటికి వచ్చి, పశ్చాత్తాపపడి, మీ కుటుంబాన్ని చేరదీసి వాళ్ల పోషణ బాధ్యతవహించి ఉంటే ఎంతో బాగుండేది. అలాగు చెయ్యకుండా ''

''ఏం చెప్పమంటారు బాబూజీ! నాకు అది శిక్షపడిపోతుందని — అంతా భయపెట్టారు. అందుకే జైలునుండి పారిపోయాను. అయినా నేను పాపినే — ముమ్మాటికీ పాపినే! నా పాపం నేననుభవించక తప్పుతుందా ? అనుభవిస్తాను. అనుభవిస్తానే యథాశక్తిగా ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నాను.''

''అంటె ?''

''వైద్యంచేసి సాధువు తెంతెంత డబ్బు సంపాదిస్తారో చెపితే మీ కాశ్చర్యం వేస్తుంది. నేనూ డబ్బు సంపాదిస్తాను, పూరూవాడా తిరిగి వైద్యంచేస్తూ. మూడేసి నెలల కొకసారి ఈ ప్రాంతాలకు వస్తాను. రోజు ఓకొడుకింటా, ఓ రోజు కూతురింటా గడుపుతాను — నా కూతురిప్పుడు నన్నుపూర్తిగా క్షమించిందిలెండి. నాదగ్గిరున్న డబ్బంతా ఇద్దరికీ సమంగా పంచుతాను''

''మీ భార్య రాగానే — ''

''శపథంచేసి చెప్తున్నాను, నావివాలు ఇమ్మంది బాబూజీ. నా భార్యవస్తే—కొడుకుదగ్గిరే వుంటే దల్చుకుంటే—నన్ను చూడనిస్తే—ఆమె కాళ్లు పట్టుకొని నా పూర్వపు నేరాలన్నీ క్షమించమని మొరపెట్టుకుంటికి నాకేమీ చిన్నతనం లేదు. ఆమె హాయిగా బ్రతకడానికి నా శాయశక్తులా సాయం చేస్తాను. ఒకటిమాత్రం నిజం. జీవితాంతంవరకూ నాకీ సాధువు వృత్తి తప్పదు.''

''సదాశివ బ్రహ్మ సాధువుగారూ! ఆ ఎర్వేష్టరుడు మిమ్మల్ని క్షమిస్తాడని నాకు నమ్మకంవుంది. మీకు సాంప్రదాయసిద్ధమైన క్రమోపదేశం లేకపోవుగాక. అయితేనేమి? పశ్చాత్తాపం ఉపదేశం. క్రమోపాసన లేకపోతేనేం? సాధువు ఎందర్నునమే ఉపాసన. తపస్సు చెయ్యలేదంటారేమో, తీర్థయాత్రలుచేస్తూ, పుణ్యక్షేత్రాలు ఎందర్శింపడమే తపస్సు. ఇవన్నీ చేస్తూ మీ పాపాన్ని ప్రక్షాళనం చేసుకుంటున్నారు. భగవంతుడే మిమ్మని లభిస్తారు. ?

శ్లో॥ అపి చేదసి పాపేభ్యః
సర్వేభ్యః పాపకృత్తమః,
సర్వం జ్ఞానప్లవేనైవ
వృజినం సంతరిష్యసి.
అపి చేత్సుదురాచారో
భజతే మా మనన్యభాక్,
సాధురేవ సమంతవ్యః
సమ్యగ్ వ్యవసితో హి సః.

సదాశివ సాధువు హృదయంలో నా మాటలు బాగా హత్తుకున్నవి కాబోలు, కన్నీళ్లతో అతడు కలవరించసాగాడు.

